సాక్షి తిరుపతి

ఆదివారం । 31 । డిసెంబర్ । 2023



18 నుంచి సదస్సులు

జిల్లాలో జనవరి 18 నుంచి పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయి సదస్సులు నిర్వహించనున్నట్టు కలెక్టర్ తెలిపారు. - 8లో



యూరియా..కొరత లేదయా

జిల్లాలో ఎక్కడా యూరియా కొరత లేదని వ్యవసాయశాఖ అధికారులు స్పష్టం చేశారు. - 8లో



ప్రతి ఇంటా సంక్షేమ వెలుగులు

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంటా సంక్షేమ వెలుగులు విరబూస్తున్నాయని తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డి వెల్లడించారు. - 8లో

న్యూస్‌రీల్

శ్రుతిమించితే చర్యలు తప్పవు



మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి

తిరుపతి క్రైమ్: నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని, సంబరాలు శ్రుతి మించితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్పీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సాంస్కృతిని కించపరిచేలా అశ్లీల నృత్యాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు. బైక్ రేస్, కార్ రేసింగ్ వంటి వాటికి పాల్పడితే కఠినమైన చర్యలు ఉంటాయన్నారు. 31వ తేదీ రాత్రి హోటల్ ఫంక్షన్ హాలు, ప్రైవేట్ సంస్థలు, క్లబ్బులు, పబ్బులు నిర్వహణకు ఏపీ పబ్లిక్ సేఫ్టీ ఇన్ఫోసిమెంట్ చట్టం 2013 ప్రకారం మార్గదర్శకాలను ఫాలో అవ్వాలన్నారు. నూతన సంవత్సర వేడుకలకు ముందుగా తమ వద్ద పర్మిషన్ తీసుకోవాలన్నారు.

ముగిసిన జాతీయ సదస్సు

తిరుపతి సిటీ: పద్మావతి మహిళా వర్సిటీ మహిళా అధ్యయన విభాగం, న్యాయశాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో సావేరీ సెమినార్ హాల్లో ×హెల్త్ అండ్ వెల్‌బీయింగ్ ఆఫ్ ఉమెన్ⅹ అనే అంశంపై రెండు రోజుల పాటు జరిగిన జాతీయ సదస్సు శనివారం ముగిసింది. ఈ కార్యక్రమానికి వీసీ డీ.భారతి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. స్త్రీ ఆర్యోగం, లింగ అసమానతలు, స్త్రీ జీవితంపై సామాజిక కట్టుబాట్లు, పౌష్టిక ఆహారం వంటి అంశాలపై ఈ సదస్సులో చర్చించినట్టు తెలిపారు. ఇదే అంశంపై వివిధ రాష్ట్రాల నుంచి విచ్చేసి సుమారు 200మంది విద్యార్థినులు పరిశోధక పత్రాలు సమర్పించారు. ఈ సదస్సులో ఏపీఎస్సీహెచ్ఈ వైస్ చైర్మన్ పీ.ఉమామహేశ్వరీ దేవి, వర్సిటీ రిజిస్ట్రార్ ఎన్.రజినీ, డీన్ ప్రొఫెసర్ కే.అనురాధ, యూనివర్సిటీ ఆఫ్ మైసూర్ ప్రొఫెసర్ ఎం.ఇందిరా, ఎస్వీ ఆయుర్వేద కళాశాల అధ్యాపకులు జ్ఞానప్రసూనా, కన్వీనర్లు నీరజ, ఇందిరా ప్రియదర్శిని పాల్గొన్నారు.

జనవరి నుంచి పెంచిన పెన్షన్

తిరుపతి అర్బన్: కొత్త ఏడాది జనవరి నుంచి పెంచిన పెన్షన్ పంపిణీ చేయనున్నట్టు కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డి తెలిపారు. పలు సంక్షేమ పథకాల పంపిణీపై శనివారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ జనవరిలో అమలు కానున్న వైఎస్సార్ పెన్షన్ కానుక, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా పథకాలకు సంబంధించి ఒక షెడ్యూల్ రూపొందించుకొని ముందుకు వెళ్లాలని సూచించారు. కొత్త పెన్షన్ లబ్ధిని రూ.2,750 నుంచి రూ.3,000కు పెంచినట్టు వెల్లడించారు. డీఆర్డీఏ పీడీ జ్యోతి, మెప్మా పీడీ రాధమ్మ, జిల్లా సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ అధికారులు చెన్నయ్య, స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ భాస్కర్ నాయుడు, జెడ్పీ డిప్యూటీ సీఈఓ ఆదిశేషారెడ్డి, డీఎల్‌డీవో సుశీలాదేవి, వాణి తదితరులు పాల్గొన్నారు.

చిరుత..కలత



ట్రాప్ కెమెరాకు దొరికిన చిరుత

తిరుమల: తిరుమల నడక మార్గంలో మరోసారి చిరుత, ఎలుగుబంటి తచ్చాడుతూ కనిపించడం ట్రాప్ కెమెరాలకు చిక్కింది. దీంతో ఫారెస్ట్ అధికారులు అప్రమత్తమయ్యారు. ఈనెల 13వ తేదీన కూడా చిరుత సంచారం నడక మార్గంలో కనిపించింది. టీటీడీ అప్రమత్తంగా ఉండడంతో భక్తులను గుంపులు గుంపులుగా అనుమతిస్తున్నారు. చిన్నపిల్లలను టీటీడీ నిర్దేశించిన సమయంలోనే నడక మార్గంలో అనుమతిస్తున్నారు.

నవశకం

'విద్యతోనే సమాజంలో ఆర్థిక అసమానతలను రూపుమాపగలం. పిల్లలను చక్కాగా చవిదిస్తేనే పేద కుటుంబాల్లో వెలుగులు నింపగలం. విద్యార్థులకు నాణ్యమైన బోధనతోనే పోటీ ప్రపంచంలో దీటుగా నిలబడగలం..' అన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. పిల్లలను బడికి పంపే తల్లులకు అండగా నిలుస్తోంది. పేదరికంతో ఏ ఒక్కరూ చదువుకు దూరం కాకూడదన్న ఉద్దేశంతో ప్రతి ఏటా అమ్మఒడిని మంజూరు చేస్తోంది. ఇది తల్లలకు కొండంత ఊరటనిస్తోంది. పిల్లల చదువుకు, వారి పోషణకు, కుటుంబ అవసరాలకు సైతం ఉపయోగపడుతోంది. చదువు కోసం అప్పు చేయాల్సిన బాధ తప్పిందని మాతృలోకం మురిసిపోతోంది. మేనమామలా ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమ్మఒడి అందిస్తున్నారని సంబరపడుతోంది. ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటామని ప్రతినబూనుతోంది. – సైదాపురం



సైదాపురం: హాజరైన విద్యార్థులు

వెంకటగిరి నియోజకవర్గ సమాచారం

మండలం	పాఠశాలలు	విద్యార్థులు	నిధుల జమ రూ.కోట్లలో
సైదాపురం	89	5,387	7.31
రాపూరు	85	3,949	5.13
కలువాయి	75	5,231	6.8
డక్కిలి	72	5,252	6.82
వెంకటగిరి	111	10,300	13.39
బాలాయపల్లి	63	3,997	5.19

అమ్మఒడిలో సిరులు!

చరిత్ర సృష్టించిన అమ్మఒడి పథకం

- పేద తల్లులకు కొండంత ఊరట
- విద్యార్థులకు మేనమామ మరో కానుక
- ఏటా ఒక్కో బిడ్డకు రూ.15,000 జమ
- వెంకటగిరి నియోజకవర్గంలో ఇప్పటివరకు రూ.44 కోట్లు వెచ్చించిన జగన్ ప్రభుత్వం

జగనన్న మేలు మరువలేం



నాకు ఇద్దరు బిడ్డలు. చాందిని, చైత్ర ఇక్కడే ఐదో తరగతి చదువుతున్నారు. వారి భవిష్యత్‌పై ఎన్నో ఆశలు పెట్టుకున్నాం. బిడ్డలను ఉన్నతంగా చదివించి, వారికి కావాల్సివన్నీ కొనిపెట్టాలంటే కష్టంగా ఉండేది. ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న ప్రకటించిన అమ్మఒడి పథకంతో అలాంటి ఇబ్బందులన్నీ తొలగిపోయాయి. బిడ్డలకు ఎప్పుడు ఏం కావాలన్నా కొనిచ్చేందుకు అమ్మఒడి పథకం డబ్బులు ఉపయోగపడుతోంది. జగనన్న చేసిన మేలు జీవితంలో మరిచిపోలేను.

– అన్నంగి పావని, దాడిశెట్టిపల్లి గ్రామం, సైదాపురం మండలం

జగన్ మామకు వందనం



మాది కలువాయి మండలం, బాలాజీరావుపేట గ్రామం. మాతల్లిదండ్రులు చంద్రమౌళి, లక్ష్మి. నా విద్యాభ్యాసాన్ని కొనసాగించేందుకు వాళ్ల పడే కష్టాలు తలుచుకుంటే ఏడుపు వస్తుంది. కానీ జగన్ మామయ్య ముఖ్యమంత్రి అయ్యాక అమ్మ ఒడి పథకం ఎంతో ఉపయోగపడుతోంది. నాకు ప్రతి ఏటా అమ్మఒడి వర్తిస్తోంది. నాడు–నేడుతో మా పాఠశాలను అందంగా తీర్చిదిద్దారు.

– జీ.హర్షిణి, 10వ తరగతి, జెడ్పీ ఉన్నత పాఠశాల, కలువాయి

అది మా అదృష్టం



నాభర్త, నేను కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాం. మాకు ఇద్దరు పిల్లలు. పెద్దబ్బాయి శ్రీరాం బీటెక్ చదువుకుంటున్నాడు. చిన్నబ్బాయి యశ్వంత్ ప్రయివేటు కళాశాలలో ఇంటర్ చదువుతున్నాడు. మాకు జగనన్న అమ్మఒడి, విద్యాదీవెన పథకాలు వస్తున్నాయి. పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు సీఎం జగనన్న మేనమామలా అండగా నిలవడ మా అదృష్టం.

– గార్లపాటి పద్మ, రాపూరు

ఊరటనిస్తోంది



మాపాప ఒక్క రూపాయి ఖర్చు లేకుండా ధర్మపురంలో ఉన్న ప్రభుత్వ స్కూల్లో రెండో తరగతి చదువుతోంది. పుస్తకాలు, యూనిఫాం కొనుగోలు చేయాలంటే గతంలో ఇబ్బందులు పడేవాళ్లం. ఇప్పడు అమ్మఒడితో పాటు విద్యాకానుక కిట్లు అందజేస్తున్నారు. ఇంగ్లిష్ మీడియం చదువులు చెబుతున్నారు. అమ్మఒడి ద్వారా ఆదుకుంటున్నారు. ఇంతకన్నా ఏం కావాలి.?

– ఉక్కడాలా లీలావతి బొగ్గుమిట్ట, వెంకటగిరి

అమ్మఒడి ఓ వరం



మాది సైదాపురంలోని దాడిశెట్టిపల్లి గ్రామం. నాకు ఇద్దరు పిల్లలున్నారు. పెద్ద అబ్బాయి అనిల్ ఈ గ్రామంలోనే రెండో తరగతి, రెండో వాడు సంజయ్ ఒకటో తరగతి చదువుతున్నారు. నా భర్త వ్యవసాయ కూలీ. ఆయన తెచ్చే డబ్బు ఇంటి అవసరాలకే సరిపోతోంది. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చే అమ్మఒడితో బిడ్డలకు ఏం కావాలన్నా కొనిచ్చేందుకు ఉపయోగపడుతోంది. అమ్మఒడి పథకం పేదలకు వరంలాంటిది.

– బుజ్జా ప్రసన్న, సైదాపురం

భరోసా కలిగింది



నాకు ప్రసాద్, మహిమ పిల్లలున్నారు. భర్తతో కలిసి పనులు చేసుకుని కుటుంబాన్ని పోషిస్తున్నా. పెద్దబ్బాయిని విద్యానగర్‌లో బీటెక్ చదివిస్తున్నా. అమ్మాయిని సైదాపురంలోని ఉన్నత పాఠశాలలో ఇంటర్ చదివిస్తున్నా. పిల్లల చదువు కోసం గతంలో చాలా ఇబ్బందులు పడ్డా. ఇలాంటి సమయంలో సీఎం జగనన్న మా పిల్లల చదువుకు కొండంత భరోసానిస్తూ అమ్మఒడి పథకాన్ని తీసుకొచ్చారు. పెద్దబ్బాయికి విద్యాదీవెన వస్తోంది. జగనన్న ఆశయానికి అనుగుణంగా పిల్లలను బాగా చదివించుకుంటున్నా.

– అర్చన, పాలూరు గ్రామం

అప్పుల సమస్యలేదు



నా బిడ్డ చదువు కోసం ప్రతి ఏటా అప్పులు చేయాల్సి వచ్చేది. కానీ ముఖ్యమంత్రి వైఎస్ జగనమోహన్‌రెడ్డి వచ్చిన తర్వాత బిడ్డల చదువుకు అప్పు చేయకుండానే అమ్మఒడి పథకం ద్వారా సంతోషంగా చదివించుకుంటున్నా. గత ఏడాది కూడా అమ్మ ఒడి పథకం ద్వారా రూ.14 వేలు బ్యాంక్ ఖాతాలో జమ అయ్యింది. ఈ సారి రూ.13వేలు వచ్చింది. జగనన్నకు జీవితాంతం రుణపడి ఉంటాం.


– ఇనగలూరు తిరుపాలమ్మ, వేములచేడు గ్రామం

నమ్మకం కలిగింది



నాకు ఇద్దరు కొడుకులు. పెద్దబ్బాయి నందు కోటలోని గురుకుల పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడు. చిన్నోడు సుదీర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నాల్గో తరగతి చదువుతున్నాడు. జగనన్న అమ్మఒడి ద్వారా ఏ ఢోకా లేకుండా బిడ్డలను చదివిస్తున్నా. బిడ్డలను ఉన్నత చదువులు చదివించగలననే నమ్మకం కలిగింది.

– బుజ్జా సుదర్శన, దాడిశెట్టిపల్లి గ్రామం



నాడు–నేడుతో సుందరంగా సైదాపురంలోని పాఠశాల

ఆ భయం లేదు



నాకు శ్రీలక్ష్మి, శ్రీకేశవ ఇద్దరు బిడ్డలు. పాప ఐదో తరగతి, బాబు ఆరో తరగతి చదువుతున్నారు. జూన్ వచ్చిందంటే పిల్లల చదువుకు ఎలా అని భయమేసేది. అప్పులు చేసి చదివించాల్సి వచ్చేది. ఇప్పుడాభయం లేదు. అమ్మఒడి ద్వారా పిల్లలను ఉన్నతంగా చదివించుకుంటున్నాం.

– తన్నీరు వెంకటరమణమ్మ, దక్కిలి

చాలా సంతోషం



మాపాప వెంకటకృష్ణ మాఊళ్లోనే 4వ తరగతి చదువుతోంది. జగనన్న వచ్చిన తర్వాత పాఠశాల పూర్తిగా మారిపోయింది. మాలాంటి పేదింటి పిల్లలు కూడా డబ్బున్న పిల్లలతో సమానంగా అన్ని వసతులున్న పాఠశాలలో చదువుకుంటున్నారనే భరోసా కలుగుతోంది. జగనన్నకు థ్యాంక్స్. చాలా సంతోషంగా ఉంది.

– సత్తాల రమ్య, బంగారుపేట

జగనన్నకు కృతజ్ఞతలు



నా బిడ్డ భార్గవి ఇక్కడుండే ప్రభుత్వ పాఠశాలలో ఐదో తరగతి చదువుతోంది. జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత వరుసగా నాలుగు విడతలు అమ్మఒడి అందింది. పాఠశాలలో పాపకు జగనన్న విద్యాకానుక కిట్ అందించారు. పాఠ్యపుస్తకాలు, నోట్‌పుస్తకాలు ఉచితంగా అందజేశారు. జగనన్నకు కృతజ్ఞతలు.

– మొలకల శంకరమ్మ, దక్కిలి

పిల్లల చదువుకు ఉపయోగం



మాకు ఇద్దరు పిల్లలున్నారు. అబ్దుల్ జకీర్ 9వ తరగతి ఓ ప్రయివేటు స్కూల్లో చదువుతున్నాడు. పెద్దోడు సీహెచ్ దాశరథిచరణ్ కలువాయి జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాడు. పిల్లల చదువుకు ఢోకాలేదు. జగనన్న ముఖ్యమంత్రి అయిన తర్వాత అన్నీ సమకూరుతున్నాయి. ముఖ్యంగా అమ్మఒడి ఎంతో ఉపయోగపడుతోంది.

– షేక్ ఆస్మా, రాపూరు

5న వెంకటగిరిలో సామాజిక యాత్ర



మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

సైదాపురం(వెంకటగిరి): సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సాధికార సమాజిక బస్సుయాత్ర జనవరి 5వ తేదీన వెంకటగిరిలో ఆరంభం కానున్నట్టు పార్టీ జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. అదే రోజున వెంకటగిరిలో యాత్ర ప్రారంభమై డక్కిలి మండలం మీదుగా, రాపూరు మండలం వరకు బస్సుయాత్ర సాగుతుందన్నారు. ఆపై రాపూరు మండలంలో బహిరంగ సభ నిర్వహించనున్నట్టు ఆయన వెల్లడించారు. ఈ మేరకు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

ప్రజలకు సేవచేసే భాగ్యం కల్పించండి

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వెంకటగిరి నియోజకవర్గంలో సుమారు ఏడాదిగా సమన్వయకర్తగా వ్యవహరిస్తూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నానని, వెంకటగిరి నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే అవకాశం ప్రసాధించాలని నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి కోరారు. పట్టణంలోని 14వ వార్డు హనుమాన్ నగర్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రజల పార్టీ అని పార్టీలో కలిసి పనిచేసిన వారికి తగిన ప్రధాన్యత ఉంటుందన్నారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ దొంతశారద, పట్టణ కన్వీనర్ జీ.ఢిల్లీబాబు, కౌన్సిలర్లు ఆరి శంకరయ్య, వహిద, ఆటంబాం శ్రీనివాసులు, న్యాయవాది ఎల్.కోటేశ్వరరావు, శ్రీరామ్ రమణమ్మ, చింతపట్ల మురళీ, యస్థాని, మధు తదితరులు పాల్గొన్నారు.

పాపానాయుడుపేటలో దొంగల బీభత్సం

- బంగారు దుకాణం లూటీ
- తుపాకులు, కత్తులు, రాడ్లతో చొరబడ్డ ముఠా
- కాల్పులు జరిపి, దుకాణంలోని అద్దాలను వగులగొట్టిన వైనం
- బంగారు నగలతో పరారైన దొంగలు.. ఒకరిని పట్టుకున్న స్థానికులు



స్వాధీనం చేసుకున్న ఇనుప చీలలు ఉన్న చక్రాలు



స్వాధీనం చేసుకున్న తుపాకీ



పట్టుబడ్డ నిందితుడు

సాక్షి, తిరుపతి: శ్రీకాళహస్తి నియోజకవర్గం, ఏర్పేడు మండలం, పాపానాయుడుపేటలో దొంగలు పడ్డారు. తుపాకులు, రాడ్లతో బంగారు దుకాణంలోకి చొరబడ్డారు. కొనుగోలు దారులు, యజమానిని భయపెట్టి నగలను అపహరించుకెళ్లారు. పారిపోతున్న వారిలో ఒకరిని మాత్రం స్థానికులు పట్టుకుని తాళ్లతో కట్టేసి పోలీసులకు అప్పజెప్పారు. స్థానికుల కథనం మేరకు.. రేణిగుంట సర్కిల్ పరిధిలోని పాపానాయుడుపేట సినిమా హాలు వీధిలోకి హెల్మెట్లు ధరించి రెండు ద్విచక్ర వాహనాల్లో ముగ్గురు ఆగంతుకులు ప్రవేశించారు. వేగంగా ఆ వీధిలోకి వెళ్లి ఎస్ఎస్ జ్యువెలరీ వద్ద వాహనాలను ఆపారు. తన చేతిలో ఉన్న ఓ తుపాకీని పేల్చారు. కదలొద్దు.. అరవొద్దు అంటూ కత్తులు, తుపాకీ చూపిస్తూ బెదిరించారు. దుండగుల చేత ఉన్న రాడ్లతో దుకాణం అద్దాలను ధ్వంసం చేశారు. అద్దాల్లో ఉన్న బంగారు ఆభరణాలను బ్యాగులో వేసుకుని తుపాకీని పేల్చుకుంటూ వచ్చి బైక్‌లో పరారయ్యేందుకు ప్రయత్నించారు. సినిమా థియేటర్ వద్ద అడ్డొచ్చిన వారిని తుపాకీతో బెదిరించారు. మరోవ్యక్తి ఐరన్ స్పిన్ బాల్స్‌తో ఉన్న బ్యాగుతో పరారయ్యేందుకు యత్నించాడు. ఎవరైనా అడ్డొస్తే ఈ ఐరన్ స్పిన్ బాల్ ఉన్న బ్యాగుతో బలంగా దాడిచేయొచ్చని భావించారు. ఒక యువకుడు పరారయ్యే క్రమంలో స్థానికులు చాకచక్యంగా అతన్ని పట్టుకున్నారు. బ్యాగు వీపునకు తగిలించుకుని ఉండడంతో దుండగుడు కిందపడ్డాడు. స్థానికులు ఒక్కసారిగా చుట్టుముట్టి దుండగుడ్ని పట్టుకుని తాళ్లతో కట్టేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. హుటా హుటిన సంఘటనా స్థలానికి చేరుకున్న గాజులమండ్యం పోలీసులు యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

భయభ్రాంతులకు గురైన స్థానికులు

రెండు బైక్‌ల్లో వచ్చిన దుండగులు క్షణాల్లో పాపానాయుడుపేటలో భయభ్రాంతులకు గురిచేశారు. తుపాకీ పేలుడు శబ్దంతో ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి. దుకాణంలో ఆభరాణాలు కొనేందుకు వచ్చిన మహిళలు హఠాత్పరిణామాన్ని చూసి నోటమాట రాకుండా వణికిపోయారు. దుకాణంలో ఉన్న యజమాని సైతం ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి. తుపాకీ, కత్తులు, రాడ్లు చూపిస్తూ లోనికి చొరబడ్డ వారంతా యువకులే. దుండగులది రేణిగుంటలోని జ్యోతినగర్ వాసులుగా అనుమానిస్తున్నారు.

పక్కా ప్లాన్?

పాపానాయుడుపేట సినిమా వీధిలో ఉన్న బంగారు నగల దుకాణంలో చోరీ చేసేందుకు దుండగులు పక్కా ప్లాన్ ప్రకారమే చొరబడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. వారంపది రోజులుగా ఆ ప్రాంతంలో తిరుగుతూ లూటీకి స్కెచ్ వేసి ఉంటారని తెలుస్తోంది. ఇందులో భాగంగానే పెద్దగా జనసంచారం లేని పాపానాయుడుపేట సినిమా హాలు వీధిలోని జ్యువెలరీ దుకాణాన్ని ఎంచుకున్నట్టు సమాచారం.

తొమ్మిది మంది ఎర్ర దొంగల అరెస్ట్



తిరుపతి మంగళం: శేషాచలం అడవుల్లో నుంచి అక్రమంగా తరలిస్తున్న 15 ఎర్ర చందనం దుంగలు స్వాధీనం చేసుకుని, రెండు వాహనాలను సీజ్ చేసిన ఘటన శనివారం చోటు చేసుకుంది. అటవీశాఖ అధికారుల కథనం.. తిరుమలలోని మామిళ్లమంద ప్రదేశం వద్ద రెండు వాహనాలు అడవిలోకి ప్రవేశించి ఎర్రచందనం దుంగలను తరలించేందుకు ప్రయత్నిస్తుండగా అటవీశాఖ అధికారులు వారిని ముట్టి తొమ్మిది మంది స్మగ్లర్లను అదుపులోకి తీసుకున్నారు. కారులో ఉన్న 15 ఎర్రచందనం దుంగలతోపాటు ఒక బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ సుమారు రూ.9 లక్షలు ఉంటుందని తెలిపారు.

యూరియా..కొరత లేదయా

పచ్చమీడియా అబద్ధపు రాతలు

- ఆర్బీకేల్లో ఎరువుల కొరత అంటూ తప్పుడు కథనాలు
- యూరియాకు ఢోకాలేదంటున్న అధికారులు

తిరుపతి అర్బన్: ఎదుటే పుష్కలంగా ఎరువులున్నా ఆ పత్రికకు కనిపించలేదేమో. ఆర్బీకేల్లో యూరియా కొరతంటూ తప్పుడు కథనాలతో రైతులను గందరగోళంలోకి నెట్టడమే పనిగా పెట్టుకుంది. గోరంతను కొండంతలు చేస్తూ అయోమయానికి గురిచేస్తోంది. ప్రభుత్వంపై విషం కక్కడమే పనిగా పెట్టుకుని అబద్ధపు ప్రచారానికి తెరలేపుతోంది. తమ అనుకూల పార్టీకి కొమ్ము కాస్తూ ఎలాగైనా అధికారంలోకి తీసుకురావాలని కుయుక్తులు పన్నుతోంది. ఇందులో భాగంగానే విలువలు, విశ్వసనీయతను కాలరాస్తూ నవ్వులపాలవుతోంది. రబీసీజన్‌కు సంబంధించి ప్రభుత్వం రైతులకు కావాల్సినన్ని ఎరువులు మంజూరు చేస్తున్నా ఆ పత్రిక అనవసర రాద్ధాంతం చేయడం విమర్శలకు తావిస్తోంది.



నెలబల్లి ఆర్బీకేలో రైతులకు యూరియా అందజేస్తున్న ఏఓ

అసలు విషయం ఏంటంటే

జిల్లాలో రబీ సీజన్‌కు సంబంధించి 1.24 లక్షల ఎకరాల్లో వరి సాగుచేశారు. ఇటీవల మిచాంగ్ తుపాన్ కారణంగా కొన్ని మండలాల్లో పంట దెబ్బతింది. దీంతో రైతులు మళ్లీ వరినాట్లకు సిద్ధమయ్యారు. అయితే ముందస్తుగా నాటిన వరి మడులు ప్రస్తుతం పొట్ట దశలో ఉన్నాయి. దీనికి యూరియా పెద్దగా అవసరం లేదు. దీంతో వ్యవసాయశాఖ అధికారుల సూచనల మేరకు ఆయా ఆర్బీకేల్లో యూరియాని నిల్వ చేయడంలేదు. ఒకటి రెండు చోట్ల అవసరాన్ని బట్టి యూరియా దింపుతున్నారు. కానీ పచ్చమీడియా ఆయా ఆర్బీకేలను ఎంచుకుని అక్కడ యూరియా నిల్వ లేదంటూ తప్పుడు కథనాలు రాసి రైతులను మభ్యపెడుతోంది.

అవసరాన్ని మించి ఎరువులు

రబీలో రైతులకు కావాల్సిన ఎరువులు మొత్తం 52,053 మెట్రిక్ టన్నులుకాగా ఇప్పటివరకు 77,955 మెట్రిక్ టన్నుల ఎరువులు తెప్పించారు. ఇందులో యూరియా 37,982 మెట్రిక్ టన్నులు, డీఏపీ 6,173, ఎంవోపీ 1,917, కాంప్లెక్స్ 28,611, ఎస్ఎస్‌పీ 3, 272 ఉన్నాయి. ఇప్పటివరకు యూరియా 26,998 మెట్రిక్ టన్నులు విక్రయించారు. అలాగే డీఏపీ 4,142, ఎంవోపీ 1,034, కాంప్లెక్స్ 16,686, ఎస్ఎస్‌పీ 1,740 వరకు విక్రయించినట్టు అధికారులు చెబుతున్నారు. ఇక యూరియా 10,983 మెట్రిక్ టన్నులు, డీఏపీ 2,030, ఎంవోపీ 883, కాంప్లెక్స్ 11,924, ఎస్ఎస్‌పీ 1,531 నిల్వ ఉన్నట్టు తెలిపారు. అవసరమైన చోట నివేదికలందిన వెంటనే ఎరువులు సరఫరా చేస్తున్నట్టు వెల్లడించారు.

పుష్కలంగా ఎరువులు



జిల్లాలో ఎరువుల కొరత లేదు. అన్ని రకాల ఎరువులను ఎప్పటికప్పుడు తెప్పించి ఇస్తున్నాం. రైతు భరోసా కేంద్రాల్లో నిల్వ ఉంచుతున్నాం. ఈసారి వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాలకు 15,552 మెట్రిక్ టన్నుల ఎరువులు తెప్పించాం. అందులో ఇప్పటివరకు 11,256 మెట్రిక్ టన్నులు విక్రయించారు. ఇంకా 4,296 మెట్రిక్ టన్నులు నిల్వ ఉంది. అవసరమైతే ప్రతిపాదనలు పంపిన మూడు రోజుల్లో ఎరువులు అందజేస్తాం. అదనపు ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవు.

– ఎస్.ప్రసాద్‌రావు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి

యూరియా కొరత లేదు



దొరవారిసత్రం మండల పరిధిలో 11 ఆర్బీకేలు ఉన్నాయి. వీటి పరిధిలోని రైతులకు అవసరాన్ని బట్టి ఎప్పటికప్పుడు ఎరువులు అందిస్తున్నాం. ఎక్కడా యూరియా కొరతలేదు. ఇప్పటివరకు 884 మెట్రిక్ టన్నుల యూరియా విక్రయించాం. మండలంలో కొన్ని చోట్ల ముందస్తుగా వరినాట్లు వేశారు. ఆయా ప్రాంతాల్లోని రైతులకు యూరియా అవసరంలేదు. అవసరం ఉన్న చోట ఎరువులు తెప్పిస్తున్నాం. శనివారం నెలబల్లి ఆర్బీకేకు 22టన్నుల యూరియా వచ్చింది.

– జ్యోతిర్మయి, ఏఓ, డీవీ సత్రం

విరివిగా యూరియా

సూళ్లూరుపేట వ్యవసాయ సబ్‌డివిజన్ పరిధిలోని సూళ్లూరుపేట, తడ, దొరవారిసత్రం మండలాల్లోని రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు ఇప్పటికే యూరియాను విరివిగా అందజేశాం. మండలానికి వెయ్యి మెట్రిక్ టన్నుల యూరియాను అన్ని రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు అందుబాటులో ఉంచాం. ఈ మూడు మండలాలకు కలిపి సుమారు మూడు వేలు మెట్రిక్ టన్నుల యూరియాను అందజేశాం. తుపాన్ కారణంగా దెబ్బతిన్న వరిపైర్ల స్థానంలో ఇప్పుడు నార్లు పోసుకుని వరినాట్లు వేస్తున్నారు. వారికి కూడా యూరియాను అందుబాటులో తెచ్చేందుకు ఇండెంట్ పెట్టారు. అవి రేపో మాపో వచ్చే అవకాశం ఉంది. 60 రోజులు దాటిన పైర్లకు యూరియా అవసరం లేదు.

– ఎన్.కవిత, ఏఓ, సూళ్లూరుపేట

అందుబాటులో 450 మెట్రిక్ టన్నులు



ప్రస్తుతం యూరియా కొరతలేదు. తుపాన్‌కు ముందు వరినాట్లు వేసుకున్న రైతులకు సరిపడే విధంగా యూరియా పంపిణీ చేశాం. ప్రస్తుతం 60 రోజులు దాటిన వరిపైర్లకు యూరియా అవసరం లేదు. తుపాన్ తరువాత వరినాట్లు వేసుకున్న రైతులకు యూరియాను అందుబాటులో ఉంచాం. తడ మండలంలోని కాదలూరు 450 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉంది.

– ఎస్ఎన్.కాంచన, ఏవో, తడ

ప్రతి గడపలో సంక్షేమ వెలుగులు

దామల చెరువు పంచాయతీలోనే రూ.52.31 కోట్ల వరకు లబ్ధి

- మహాపాదయాత్రలో తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డి వెల్లడి

పాకాల : ప్రతి గడపలో సంక్షేమ వెలుగులు విరబూస్తున్నాయని, రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం తథ్యమని తుడా చైర్మన్, చంద్రగిరి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని దామలచెరువు పంచాయతీలో రెండో రోజు గడపగడపకు మహా పాదయాత్ర నిర్వహించారు. ఆయనకు స్థానికులు దిష్టితీసి, పూల మాలలు వేసి ఆత్మీయంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన మసీదు వీధి, సందువీధి, శ్రీహరిపురం, నల్లానివారిపల్లి, జనప వీధి, బజార్‌వీధి, రెడ్డివారివీధి, ఊటుకాల్వ, మఖాన్‌వీధిల మీదుగా యాత్ర సాగించారు. ప్రతి గడపకూ వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించారు. అనంతరం సంక్షేమ బుక్‌లెట్‌ను అందించి ప్రభుత్వ పథకాలపై ఆరాతీశారు. స్థానికంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులతో ముచ్చటించారు. ట్రాక్టర్ గ్యారేజ్‌లో మెకానిక్‌గా పనిచేస్తూ అందరిచూపు తనవైపు తిప్పుకున్నారు. దామలచెరువు పంచాయతీలో రూ.52.61 కోట్ల సంక్షేమ నిధులు లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసినట్టు తెలిపారు. పరోక్షంగా రూ.1.77 కోట్ల విద్యాకానుక, జగనన్న తోడు వంటి పథకాల ద్వారా లబ్ధి చేకూరిందని తెలిపారు. మరో రూ.4 కోట్లతో అభివృద్ధి పనులు జరిగాయని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ లోకనాథం, కన్వీనర్ నంగా నరేష్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కపిలేశ్వర్ రెడ్డి, హరిప్రసాద్‌రెడ్డి, భాస్కర్‌నాయుడు, సేట్ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ రఘుపతి, సర్పంచ్ సునిత, రహీం, హసీనా, నాగూర్, వినాయక, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.





వృద్ధుడిని ఆప్యాయంగా పలకరిస్తూ.. మెకానిక్ పనిచేస్తూ..

6 కిలోల గంజాయి స్వాధీనం

వెంకటగిరి రూరల్: చెన్నైకి గంజాయిని తీసుకెళ్తున్న ఇద్దరు వ్యక్తులను సెబ్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 6 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్న ఘటన శనివారం పట్టణంలో చర్చనీయాంశమైంది. ఈ మేరకు సెబ్ సీఐ నాగేశ్వరరావు శనివారం విలేకరులతో మాట్లాడుతూ వెంకటగిరి రైల్వేస్టేషన్ పరిసరాల్లో తనిఖీలు నిర్వహిస్తుండగా కాంచీపురానికి చెందిన సేతు నవీన్‌కుమార్, మురుగేశన్ నిర్మల్‌కుమార్‌లు అనుమానాస్పదంగా కనిపించారన్నారు. తనిఖీలు నిర్వహించగా వారి వద్ద నుంచి ఆరు కిలోల గంజాయిని గుర్తించి స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించారు. దీని విలువ సుమారుగా రూ.1.2 లక్షలు ఉంటుందని తెలిపారు. సమావేశంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్ఐ గంగాధర్, కానిస్టేబుల్ మునిశేఖర్, రఫీ, పుట్టయ్య పాల్గొన్నారు.

18 నుంచి జాతీయ స్థాయి సదస్సులు

తిరుపతి అర్బన్: తిరుపతిలోని శిల్పారామంలో జనవరి 18 నుంచి మూడు రోజుల పాటు పంచాయతీరాజ్ జాతీయ స్థాయి సదస్సులను నిర్వహించనున్నట్టు కలెక్టర్ కే.వెంకటరమణారెడ్డి తెలిపారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ శుభం భన్సల్‌తో కలిసి ఆయన అధికారులతో సమీక్షించారు. అభివృద్ధి లక్ష్యాలు, స్థానికీకరణ, ఆరోగ్యకరమైన గ్రామం తదితర అంశాలపై సదస్సు కొనసాగుతుందని చెప్పారు. జాతీయ వర్క్‌షాప్‌నకు వివిధ రాష్ట్రాల నుంచి మంత్రులు, రాష్ట్ర స్థాయి అధికారులు సుమారు వెయ్యి మంది పాల్గొంటారని తెలిపారు. అన్ని శాఖలు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. డీఆర్వో పెంచలకిషోర్, ఉమ్మడి జిల్లా జెడ్పీ సీఈవో ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతి తర్వాత రాజకీయ చైతన్య యాత్ర



రాష్ట్ర అధ్యక్షుడిని సత్కరిస్తున్న నేతలు

తిరుపతి కల్చరల్: 2024 సంక్రాంతి తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా కురుబ, కురుమ, కురువల రాజకీయ చైతన్య యాత్ర చేపట్టనున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు జబ్బల శ్రీనివాసులు తెలిపారు. శనివారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ రాజకీయ చైతన్య యాత్ర కుప్పం నుంచి కర్నూల్ వరకు, అటు ఒంగోలు నుంచి గోదావరి జిల్లాల వరకు నిర్వహిస్తామన్నారు. ఈనెల 26న మదనపల్లిలో కనకదాసు జయంతి వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు.